క్లుప్తంగా

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



మోటకొండూర్: మోటకొండూర్ మండల తహసీల్దార్‌గా విన్నకోట నాగదివ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ శాంతిలాల్‌ను కలెక్టరేట్‌కు అటాచ్ చేశారు.

డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న అధ్యాపకులు

ఆలేరురూరల్: ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం, అధ్యాపకులు గురువారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా డిగ్రీ కళాశాలకు మంచినీటి సదుపాయం, విద్యార్థులకు ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవీందర్, సౌజన్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

రామన్నపేట: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం అన్నారు. నల్లగొండ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు కళాశాల విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, రన్నింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు గురువారం ఆమె బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, పీడీ డాక్టర్ రవిందర్‌రావు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ చిన్నబాబు పాల్గొన్నారు.

సాగు జలాలు అందించాలి

రాజాపేట: రాజాపేట మండలంలోని గొలుసు కట్టు చెరువుల ద్వారా సాగు జలాలు అందించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ కోరారు. గురువారం రాజాపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరయ్య, మండల కిసాన్ మోర్చ అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

గోదావరి జలాలు అందించాలి

బొమ్మలరామారం: బొమ్మలరామారం మండలానికి గోదావరి జలాలు అందించాలని మైలారం గ్రామస్తులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. వారిలో మాజీ సర్పంచ్ బండ వెంకటేష్, నాయకులు ఏనుగు శ్యామల్ రెడ్డి, మాదిరెడ్డి ముకుంద్ రెడ్డి, కొండల్‌చారి ఉన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

వలిగొండ: మండలంలోని ఎం తుర్కపల్లిలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన సీనియర్ బాలుర జట్టును ఫిబ్రవరిలో ఆదిలాబాద్‌లో నిర్వహించనున్న కబడ్డీ పోటీలకు ఎంపిక చేశారు. క్రీడాకారుల నైపుణ్యతను చూసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య తెలిపారు.

చెక్కు అందజేత

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఎల్లంబావి గ్రామానికి చెందిన కంకల మల్లేశ్వరికి మంజూరైన రూ.40వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం స్థానికంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంది రవికాంత్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం కొండల్, మాజీ ఎంపీటీసీ కంది భూపాల్‌రెడ్డి, నాయకులు బాలం పవన్, గంజి కృష్ణ, తోర్పునూరి లింగస్వామి, ఉపేందర్, పన్నాల మధుసూదన్ పాల్గొన్నారు.

నేటి నుంచి మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని మార్కండేశ్వరస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు వేశారు. దేవాలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. శుక్రవారం అఖండ దీపారాధనతో ప్రారంభమై 7న రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని దేవాలయ కమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ తెలిపారు.

కందుల పరిశీలన అధికారిగా గోపినాథ్

మోత్కూరు: మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రం నాణ్యత పరిశీలన అధికారిగా ఏఈఓ తుంగ గోపినాథ్ నియామకమయ్యారు. ఈమేరకు గురువారం జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు.

తాళం వేసిన ఇళ్లే లక్ష్యం

- భువనగిరిలో వరుస దొంగతనాలు
- భయాందోళనకు గురవుతున్న ప్రజలు

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలో జరుగుతున్న వరుస దొంగతనాలు జనం కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతుండడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత నెల రోజులుగా అధికారికంగా పదికి పైగా కేసులు నమోదు కాగా పోలీస్‌స్టేషన్ వరకు రానికి చాలానే ఉన్నాయి. పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

ఇటీవల జరిగిన చోరీ ఘటనలు..

- ఈ నెల 7న భువనగిరి పట్టణంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న జగదీశ్ ఇంట్లో దొంగలు పడి నాలుగు తులాల బంగారం, రూ.10,500 నగదు చోరీ చేశారు.
- ఈ నెల 14న పట్టణంలోని ప్రగతి నగర్‌లో ఓ ఇంట్లో చేరి చేసి 3 తులాలకు పైగా బంగారు గొలుసు ఎత్తుకెళ్లారు.
- ఈ నెల 21న భువనగిరి బస్టాండ్ నుంచి సంతోష్‌నగర్‌కు నడుచుకుంటూ వెళ్తున్న బీబీనగర్ మండలం బట్టుగూడేనికి చెందిన మాలోతు ధనమ్మ మెడలో నుంచి ఐదు తులాల పుస్తెల తాడు లాక్కొని వెళ్లారు.



ఇటీవల భువనగిరి పట్టణంలో జరిగిన చోరీ ఘటనలో విచారణ చేస్తున్న పోలీసులు

- ఈ నెల 21న భువనగిరి పట్టణంలోని తారాకరాంనగర్‌లో రెండు ఇళ్లలో చోరీ జరిగింది. ఓ ఒంట్లో రూ. 20వేలు, తులం బాగారం, మరో ఇంట్లో 10 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు.
- ఈ నెల 24న పట్టణంలోని ఎల్‌బీనగర్‌లో చెన్నోజు భిక్షపతి ఇంటికి తాళం వేసి పని మీద వెళ్లాడు. సాయంత్రం వచ్చే సరికి ఇంట్లోని రూ. 1.40 లక్షల విలువైన బంగారం ఆభరణాలు, రూ.12వేల నగదు చోరీకి గురైంది.

ఆలేరులో నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్: ఆలేరు ప్రాంతంలోని నిరుద్యోగ సమస్యలను నిర్మూలిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో ఆయన మాట్లాడారు. మ్యాజిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొని ఆలేరు ప్రాంతం నుంచి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం సంతోషకరమన్నారు. ఆలేరు డిగ్రీ కళాశాలకు ఆర్వో ప్లాంట్ మంజూరు చేస్తామని తెలిపారు. అంతకుముందు గాంధీ వర్ధంతి సందర్భంగా ఆలేరు పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారాం, జాబ్ మేళా ప్లేస్‌మెంట్ నిర్వాహకురాలు నాగమణి, జనగాం ఉపేందర్‌రెడ్డి, నీలం పద్మ, శ్రీకాంత్, సాగర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పాము అనీత, ఉట్కూరి సురేష్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనీల్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

గాంధీ మార్గం ప్రపంచానికే ఆదర్శం



కలెక్టరేట్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, ఉద్యోగులు

భువనగిరి : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ జగన్‌మోహన్‌ప్రసాద్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భువనగిరి: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం గాంధీజీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని గాంధీ పార్క్‌లో గల గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ పట్టణ శాఖ చైర్మన్ వెల్లంకి పురుషోత్తంరెడ్డి, సభ్యులు జడల అమరేందర్, చంద్రశేఖర్, బండారు రవివర్ధన్, వేణుమాదవ్ పాల్గొన్నారు. హన్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాపాక కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో రాజీవ్ ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం, ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్ల నర్సింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుర్వి నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్: మహాత్మాగాంధీ చూపిన మార్గం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాంధారి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గురువారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీపార్క్‌లోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ల సంధ్య, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ నర్సింహాచారి, మండల ప్రధాన కార్యదర్శి అనంత రెడ్డి, పట్టణ కార్యదర్శి మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామ పంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త వంగపల్లి అంజయ్య స్వామి, బేజాడికుమార్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు

రామన్నపేట: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కక్కిరేణి గ్రామస్తులు గురువారం ఆయన విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులను సన్మానించారు.

గాంధీ ఆశయాలను సాధించాలి

మోత్కూరు: మహాత్మాగాంధీ ఆశయాలను సాధించాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ అన్నారు. గురువారం మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జాతిపితకు నివాళి

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందెల హరీష్, బందారపు లక్ష్మణ్, పడాల సతీష్‌చారి, తోట శ్రీనివాస్, ప్యాట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అలైన్‌మెంట్ మార్పునకు సహకరించాలి

చౌటుప్పల్ : రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ భూ నిర్వాసితులు గురువారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. కొంత మంది ప్రయోజనాల కోసం అలైన్‌మెంట్‌ను ఇష్టానుసారంగా రూపొందించారని ఆరోపించారు. అలైన్‌మెంట్‌ను నిబంధనల ప్రకారంగా మార్పించేందుకు సహకరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. త్వరలోనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం రేవంత్‌రెడ్డిలతో భూనిర్వాసితులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయిస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు నిర్వాసితులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాములు, రామలింగం, వెంకటేశం, ఉపేందర్‌రెడ్డి, దశరథ తదితరులున్నారు.



ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న భూనిర్వాసితులు

హామీలు అమలు చేయకుంటే ఊరుకునేది లేదు

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయకుంటే ఊరుకునునేది లేదని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలో సంక్షేమ పథకాలను అమలు చేపించాలని కోరుతూ మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం)లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



చౌటుప్పల్: గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

హామీలు అమలు చేయాలి

భువనగిరి: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం భువనగిరి పట్టణంలోని గాంధీ పార్క్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల వినతి

చౌటుప్పల్ : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గాంధీపార్క్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి పాల్గొన్నారు.

ఒక్క హామీనీ అమలు చేయలేదు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి ఆరోపించారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీ విగ్రహానికి వారు వినతిపత్రం అందజేశారు.

గుండాల: మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గుండాల మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో ఉన్న విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

రాజాపేట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 420 రోజులు గడిచినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాజాపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి

మోటకొండూర్: ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించి హామీలు అమలయ్యేలా చూడాలని పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య కోరారు. ఈమేరకు గురువారం మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

రామన్నపేట: ఎన్నికల హామీలు అమలు చేసే ఆలోచనను కాంగ్రెస్ నాయకులకు ప్రసాదించాలని కోరుతూ రామన్నపేటలో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.

మోత్కూరు: కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, కార్యదర్శి గజ్జి మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

ఆలేరురూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం ఆరోపించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆలేరులోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మొరిగాడి వెంకటేష్, కొలుపుల హరినాథ్, బింగి రవి, పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వలిగొండ: మండల ఆర్యవైశ్య సంఘం, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వలిగొండ మండలంలోని కంచెనపెల్లి గ్రామంలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గజ్జెల అమరేందర్, బెలిద శ్రీనివాస్, మొలుగు నర్సయ్య, అపిశెట్టి సంతోష్, పోకల రమేష్, తుమ్మల వెంకట్ రెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

భూదాన్‌పోచంపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు నిరసనగా భూదాన్‌పోచంపల్లిలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, లింగస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

వినతి పత్రంతో నిరసన

బీబీనగర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసగిస్తోందని గురువారం బీబీనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బొక్క జైపాల్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల పేరుతో మోసం

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి, 420రోజులు గడుస్తున్నా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురంలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించి, వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, కూసుకుంట్ల సత్తిరెడ్డి, గడ్డం మురళీధర్‌రెడ్డి, శివరాత్రి విద్యాసాగర్, జక్కిడి ధన్వంతరెడ్డి పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల తదితరులు

సంక్షిప్త సమాచారం

తాటి చెట్టు పైనుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

భూదాన్‌పోచంపల్లి: తాటి చెట్టు పైనుంచి పడటంతో గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం సాయంత్రం భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గీత కార్మికుడు కప్పల జంగయ్య రోజు మాదిరిగా గ్రామ శివారులో తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా మోకు జారి పడ్డాడు. దీంతో కడుపు భాగంలో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

పశు వైద్యశిబిరం

వలిగొండ: మండలంలోని నాతాళ్లగూడెంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో గురువారం 58 పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది మహేష్, ఉపేందర్, భిక్షం, మల్లేశం రైతులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

మోత్కూరు: కుష్టు వ్యాధి దినోత్సవం సందర్భంగా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్థానిక ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పల్లె డాక్టర్ ఉమ, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం యాక్టివిటీస్ సొసైటీ అధ్యక్షుడిగా వెంకన్న

మోత్కూరు: సమాచార హక్కు చట్టం యాక్టివిటీస్ సొసైటీ మండల అధ్యక్షుడిగా అనాజిపురం గ్రామానికి చెందిన నోముల వెంకన్న నియామకమయ్యారు. ఈమేరకు గురువారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు దివ్యాంగులకు వైద్య శిబిరం

రామన్నపేట: రామన్నపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు అలింకా కంపెనీ సౌజన్యంతో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు సీడీపీఓ వెంకటరమణ గురువారం తెలిపారు. రామన్నపేట, చౌటుప్పల్, వలిగొండ, సంస్థాన్ నారాయణపురం మండలాల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రుణాలు మాఫీ చేయాలి

చౌటుప్పల్: గొర్రెల కాపరులకు ప్రభుత్వం ఇచ్చిన ఎన్‌సీడీసీ రుణాలు వెంటనే మాఫీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన పెంపకందారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నర్సింహ, మండల కార్యదర్శి కొండె శ్రీశైలం, ప్రతినిధులు గడగొట్టి జంగయ్య, జెనిగల యాదయ్య, గునమోని అయిలయ్య, కోడె వెంకటేశం, అరిగె బీరప్ప, బాలం శంకరయ్య, బాలం పవన్, నారి బాలరాజు, పాండు పాల్గొన్నారు.

వచ్చే నెల 7న మహా ప్రదర్శన

రామన్నపేట: హైదరాబాద్‌లో వచ్చే నెల 7వ తేదీన నిర్వహించనున్న లక్ష డప్పులు, వేయి గొంతుల మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఈర్లపల్లి మల్లయ్య, మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి కోరారు. గురువారం రామన్నపేటలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కార్యదర్శి నల్ల స్వామి, వంగాల మారయ్య, కక్కిరేణి రవిందర్, కొమ్ము శేఖర్, మేడి రాజు, నోముల విష్ణు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫీజులు నియంత్రించాలి

రామన్నపేట: కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ డిమాండ్ చేశారు. గురువారం రామన్నపేటలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేకల శివకుమార్, కార్యదర్శిగా పుట్టల ఉదయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సందీప్, నరేష్ ఎన్నికయ్యారు.

ప్రహరీ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మోత్కూరు: మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సుమారు 40 ఏళ్ల క్రిందట ప్రభుత్వం నిర్మించిన పాఠశాల ప్రహరీ, చెట్లను గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి ధ్వంసం చేశారని విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ప్రధానోపాధ్యాయులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన స్థలమని వెంకట్‌రెడ్డి ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడని కలెక్టర్‌కు, జిల్లా విద్యా శాఖ అధికారులకు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశామని తెలిపారు.

బోరు మోటారు అందజేత

బొమ్మలరామారం: మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కుకుట్ల ఈశ్వర్ తన ఫౌండేషన్ ద్వారా గ్రామంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి గురువారం బోరు బావి తవ్వించి మోటారు పంప్‌సెట్‌ను విరాళంగా అందజేశారు.

రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

యాదగిరిగుట్ట: జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆరుట్ల కిషోర్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్లపై అవగాహన సదస్సు



రాయగిరి సందర్శనకు వెళ్తున్న కళాశాల విద్యార్థులు

భువనగిరి: మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల యూనిటీ ఫార్మసీ పీజీ కళాశాలలో గురువారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొబైల్ ఫోన్లపై కన్స్యూమర్ అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాయగిరి గ్రామాన్ని సందర్శించి వినియోగదారుల అభిరుచులు, కొనుగోలు శక్తి, వివిధ రకాల వస్తువులు, ధరలు, తయారీ, వినియోగదారుల హక్కులు, స్మార్ట్ ఫోన్ ఉపయోగించడం వల్ల ప్రయోజనాలపై అవగాహన కల్పించి గ్రామస్తులను చైతన్య పర్చారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ సరిత, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, కళాశాల ఏఓ సునిత, హెచ్‌ఓడి సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహా ప్రదర్శన విజయవంతం చేయాలి

మోత్కూరు: ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు, వెయ్యి గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న కోరారు. దండోరాం సాంస్కృతిక కళానేతల ప్రచార యాత్ర గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చేరుకుంది. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, నాయకులు పాల్గొన్నారు.

డప్పుల పంపిణీ

రాజాపేట: మండలంలోని కుర్రారం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ బూతుకూరి నరసింహారెడ్డి స్థానిక దళితులకు గురువారం 31 డప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎర్రగుంట ప్రభాకర్, మేడి శీను, సునీల్, కాంగ్రెస్ నాయకులు పీఏసీఎస్ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, పెంటపర్తి సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు, వీల్ చైర్ల పంపిణీ

భువనగిరి: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 21 మంది మహిళలకు కుట్టు మిషన్లు, జిల్లా కోర్టుకు వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ. రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ వెంకట్‌రెడ్డి, క్లబ్ డిప్యూటీ గవర్నర్ నర్సింహాయాదవ్, కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, కోశాధికారి దేవేంద్రచారి, కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, క్లబ్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ శెట్టి బాలయ్య యాదవ్ పాల్గొన్నారు.



కుట్టు మిషన్లు అందుకున్న మహిళలతో ఆర్డీఓ

దరఖాస్తుదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ పూర్ణచందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన అంటూ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మరోసారి మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రతి దరఖాస్తుదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిది తునికి దశరథ, వడ్డేమాన్ నరేందర్, బైరి మహేందర్, అర్చన, శంకర్ పాల్గొన్నారు.

పథకాలు అమలు చేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేయాలని కోరుతూ గురువారం బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారిలో పట్టణ, మండల అధ్యక్షుడు డబ్బికార్ సాహెశ్, గుండ్ల రాజుయాదవ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి ఉన్నారు.